క్లుప్తంగా

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

దొరవారిసత్రం : ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో శివరాజు తెలిపారు. వారు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బీఎల్‌వోలు, సెక్టార్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల రోజున ప్రశాంత వాతావరణంలో ప్రతి ఓటరూ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్ సదుపాయం కల్పించాలన్నారు. పోటీ చేసే అభ్యర్థులు ప్రచారంలో వాడే వాహనాల వివరాలు సువిధ యాప్‌లో ముందుగానే దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాలని తెలియజేశారు.

రేపు నాయుడుపేటకు చంద్రబాబు రాక

సూళ్లూరుపేట : టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు శనివారం నాయుడుపేటకు రానున్నారు. ఆయన నాయుడుపేటలోని పాత బస్టాండు వద్ద డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం సమీపంలో ప్రజాగళం బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆ పార్టీ నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం సాయంత్రం 3 గంటలకు చంద్రబాబు ప్రత్యేక హెలికాప్టర్‌లో పట్టణంలోని ఏఎల్‌సీఎం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద దిగి అక్కడి నుంచి కార్లు, మోటార్ బైక్‌లతో ర్యాలీగా సభా వేదిక వద్దకు చేరుకుంటారు. ఆయన పర్యటన నేపథ్యంలో నెలవల విజయశ్రీని తప్పించి పనబాక లక్ష్మీకి టికెట్టు కేటాయిస్తారనే ప్రచారం జోరుగా జరుగుతోంది. విజయశ్రీని తప్పిస్తే నెలవల నుంచి తీవ్రమైన వ్యతిరేకత వచ్చే అవకాశం లేకపోలేదు. ఈ నేపథ్యంలో చంద్రబాబు పర్యటనను ఎలా విజయవంతం చేయాలా అని తెలుగు తమ్ముళ్లు తలలు పట్టుకుంటున్నారు.

తాగునీటి సమస్య లేకుండా సత్వరం చర్యలు

చిల్లకూరు : వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఎంపీడీవో భానుమూర్తి తెలిపారు. ఆయన గురువారం పంచాయతీల కార్యదర్శులు, సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గామ కూడలిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో తాగునీటి వనరులను పరిశీలించి, అవసరమైతే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల సహకారంతో కొత్త బోర్లు వేయాలన్నారు. మెట్ట ప్రాంతాలైన ఉడతావారిపాళెం, వల్లిపేడు, పల్లమాల, కలవకొండ గ్రామాల్లో తాగునీటి బోర్లను మరమ్మతులు చేపట్టాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హేమంత్ మాట్లాడుతూ ప్రభుత్వం తెలుగు గంగ నీటిని విడుదల చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఆ నీరు మండలాలకు వస్తే భూగర్భ జలాలు పెరిగి సమస్య పరిష్కారమవుతుందని వివరించారు. ఈవోపీఆర్‌డీ మాణిక్యం పాల్గొన్నారు.

తాగునీటిని వృథా చేయొద్దు

నాయుడుపేట టౌన్ : నాయుడుపేట మున్సిపాలిటీలో తాగునీటి సమస్యపై సత్వర చర్యలు తీసుకుంటామని కమిషనర్ జనార్దన్ రెడ్డి తెలిపారు. ఆయన గురువారం మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే స్వర్ణముఖి నదితో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న 52 బోర్ల నుంచి తాగునీటిని సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. వర్షాభావ పరిస్థితుల వల్ల వచ్చే మూడు నెలల్లో భూగర్భ జలాలు అడుగంటే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్టు వివరించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు తాగు నీటిని వృథా చేయవద్దని కోరారు. మున్సిపాలిటీ కొలాయిల నుంచి వచ్చే నీటితో రోడ్లు, వాహనాలను కడుతుగుతూ నీటిని వృథా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాగునీటి సమస్యపై మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్‌ను 85008 45554, వాటర్ సప్లయి ఇన్‌చార్జి 98497 42056లకు ఫోన్ చేసి చెప్పవచ్చన్నారు.

ఉద్యాన పంటల సాగులో జాగ్రత్తలు పాటించాలి

పెళ్లకూరు: నిమ్మ, జామ, టమాటా, వంగ, బెండ, కాకర, మిర్చీ తదితర ఉద్యాన పంటల సాగులో వాతావరణ మార్పులకు అనుకూలంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి దశరథరామిరెడ్డి తెలిపారు. ఆయన గురువారం తాళ్వాయిపాడు, కానూరు గ్రామాల్లోని ఉద్యాన పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం కురుస్తున్న మంచు, విపరీతమైన ఎండల వల్ల జామ, నిమ్మ చెట్లను ఆశించే తెగుళ్లు, వాటి నివారణపై అవగాహన కల్పించారు. జామ చెట్లుకు కొమ్మలు కత్తిరింపు ఎలా చేయాలో చూపించారు. పూతదశలో వేప నూనె పిచికారీ చేయడంవల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. అదేవిధంగా నర్సరీల్లో ఆకు కూరల పంటల సాగుపై మెళకువలను తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక ఉద్యాన అధికారి శారద, రైతులు బాలసుబ్రమణ్యం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కండలేరులో 8.208 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో గురువారం నాటికి 8.208 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 250 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 10, లోలెవల్ కాలువకు 10 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

జగనన్నను సీఎంను చేసుకోవడమే లక్ష్యం

- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



ఎమ్మెల్యే సంజీవయ్యను సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

నాయుడుపేట టౌన్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని తిరిగి సీఎంగా చేసుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య సూచించారు. ఆయనను గురువారం నాయుడుపేట క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నాయుడుపేట పట్టణం, మండలాల నూతన కమిటీల అధ్యక్షులు కలిశారు. శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తల మధ్య చిన్న చిన్న మనస్పర్థలు, భేదాభిప్రాయాలు ఉంటే పక్కన పెట్టి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ప్రతి గడపకూ వెళ్లి వారు ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని వివరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బైనా మల్లికార్జునరెడ్డి, ఒట్టూరు కిషోర్‌యాదవ్, పాదర్తి హరినాథ్‌రెడ్డి, మెస్ భాస్కర్ రెడ్డి, తన్నమాల రమణయ్య, అన్నమేటి చంద్రారెడ్డి, రాహుల్, భవాన్, కింగ్స్‌వే జిలాని, ఇస్మాయిల్, షేక్ రఫీ, ఆర్కాట్ శాంతకుమార్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



మడలంలోని చెరువు కండ్రిగ గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ జెట్టి వేణు తల్లి సుబ్బమ్మ పెద్ద కర్మ గురువారం నిర్వహించారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ అల్లూరు అనీల్‌కుమార్‌రెడ్డి, చెంగాళమ్మ ట్రస్టు బోర్డు చైర్మన్ దువూరు బాలచంద్రారెడ్డి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ కళత్తూరు శేఖర్ రెడ్డి, శివాలయ చైర్మన్ స్వామిరెడ్డి పాల్గొని జెట్టి వేణును పరామర్శించారు. – సూళ్లూరుపేట రూరల్

ప్రశాంతంగా బార్ అసోసియేషన్ ఎన్నికలు



నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న న్యాయవాదులు

గూడూరు రూరల్ : గూడూరు కోర్టులో గురువారం బార్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. అధ్యక్షుడిగా పసుపులేటి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి వసంతకుమార్, కోశాధికారిగా వహీద, లైబ్రేరియన్‌గా వెంకటక్రిష్ణయ్య, ఉపాధ్యక్షుడిగా మస్తానయ్య, జాయింట్ సెక్రటరీగా నాగూర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా ప్రతీప్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి సర్దార్ తెలిపారు. కార్యక్రమంలో వనం ప్రసాద్, చంద్రశేఖర్, నవకోటి, మధుకర్, వెంకటేశ్వర్లు, సుమన్, శ్రీనివాసులు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల నూతన కార్యవర్గం ఎన్నిక



బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

సూళ్లూరుపేట రూరల్ : మండల న్యాయవాదుల సంఘం (బార్ అసోసియేషన్) ఎన్నికలను గురువారం నిర్వహించారు. న్యాయమూర్తి ఎస్.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలను వెల్లడించారు. ఎన్నికల అధికారిగా బద్దెపూడి మల్లికార్జున్ రెడ్డి వ్యవహరించారు. అధ్యక్షుడిగా శ్రీరాములు యాదవ్, కార్యదర్శిగా క్రాంతి కుమార్, ఉపాధ్యక్షుడిగా పీఎస్ఆర్‌వీ.ప్రసాద్, కోశాధికారిగా లొక్కు గణపతి, జాయింట్ సెక్రటరీగా సీహెచ్ మురళీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి న్యాయమూర్తి, ఇతర న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

నా బిడ్డను ఆశీర్వదించండి



గ్రామస్తులతో మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి

వెంకటగిరి రూరల్ : తన బిడ్డ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ప్రజలకు సేవ చేయాలని ముందుకు వచ్చాడని, ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి కోరారు. ఆమె గురువారం వెంకటగిరి రూరల్ మండలం జీకేపల్లి, కళవలపూడి, కుమ్మరిపేట, కె ఉప్పరపల్లిలో పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి వారు పొందిన పథకాలు, లబ్ధిని వివరించారు. ఆమె మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తన భర్త, మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి, తాను అనేక అభివృద్ధి పనులు చేశామన్నారు. తమను ఆదరించినట్టే తన బిడ్డనూ ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఆమె మొరవనేని అంజమ్మ, వడపల్లి సుబ్బరామయ్య, రాజేంద్ర, బత్తయ్య, చంద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కాల్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఎం.వెంకటేశ్వర్లు, యాతలూరు సింగిల్‌విండో అధ్యక్షుడు నాగయ్య, తిరుపాల్‌నాయుడు, రమణయ్యనాయుడు, రాజారెడ్డి, మోహన్ రెడ్డి, సురేష్, సాయిమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



ఇందిరమ్మను ఓదార్చుతున్న రాజ్యలక్ష్మి

మాజీ ఎంపీపీకి పరామర్శ

ఓజిలి: మండలంలోని కురుగొండ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ముమ్మారెడ్డి ఇందిరమ్మను గురువారం మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి పరామర్శించారు. ఇందిరమ్మ భర్త ప్రభాకర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆమె గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఆమె వెంట వైఎస్సార్‌సీపీ నాయకుడు కొండూరు దామోదర్‌రాజు ఉన్నారు.

నేత్రపర్వంగా విగ్రహ ప్రతిష్ట

సైదాపురం: మండలంలోని జోగిపల్లిలో నిర్మించిన ఆలయంలో సిద్ధేశ్వరస్వామి స్వామి, కామాక్షిదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, మహాకుంభాభిషేకాన్ని గురువారం నేత్ర పర్వంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల, భక్తుల జయజయధ్వానాలు, మంగళ వాయిద్యాల నడుమ విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఒగ్గుకృష్ణయ్య, ఆదూరు శ్రీనివాసులు, పల్లాపు రామకృష్ణ, కోలా భాస్కర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి పరిస్థితి విషమం



చికిత్స పొందుతున్న మాలిక్ చిప్పన్

వాకాడు: మండలంలోని తూపిలి పాళెం బీచ్‌లో నీటమునిగిన యువకుడి పరిస్థితి విషమంగా ఉన్నట్టు ఎస్‌ఐ పవన్‌కుమార్ తెలిపారు. బుచ్చినాయుడుకండ్రిగకు చెందిన వసంత్, కుమార్, దినేష్, మాలిక్ చిప్పన్ గురువారం తూపిలిపాళెం బీచ్‌కు వచ్చారు. అక్కడ స్నానం చేస్తుండగా మాలిక్ చిప్పన్ ప్రమాదవశాత్తు నీట మునిగిపోయాడు. స్నేహితులు, స్థానికులు అతన్ని కాపాడి ఒడ్డుకు చేర్చారు. 108లో వాకాడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో గూడూరు ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పవన్‌కుమార్ తెలిపారు.

వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యం కావాలి



బాలాయపల్లి నేతలతో మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



సుందరరామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి రూరల్ : సార్వత్రిక ఎన్నికల సమరంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆయన గురువారం తన నివాసంలోని ఎన్‌జేఆర్ భవనంలో వెంకటగిరి మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ రానున్న 45 రోజులు చాలా కీలకమన్నారు. ప్రతి ఒక్క కార్యకర్తా ప్రత్యేక ప్రణాళికలతో ప్రచారానికి సిద్ధంగా ఉండాలన్నారు.

నేదురుమల్లిని కలిసిన బాలాయపల్లి నేతలు

తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని గురువారం బాలాయపల్లి మండల వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ వెందోటి మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వెందోటి కార్తీక్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. నేదురుమల్లి మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో మేనిఫెస్టోలో చెప్పిన అంశాలన్నింటినీ అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని తెలిపారు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేశారని గుర్తు చేశారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి నేదురుమల్లి పరామర్శ

డక్కిలి: డక్కిలి గ్రామానికి చెందిన పోలి సుందరరామిరెడ్డి అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి గురువారం డక్కిలికి చేరుకున్నారు. సుందరరామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పీ జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, నాయకులు డి.రవీంద్రారెడ్డి, పోలి మోహన్‌రెడ్డి, ఎం.నారాయణరెడ్డి, వేణుగోపాల్, వేణునాయుడు, పెంచలరెడ్డి పాల్గొన్నారు.

సైనికుల్లా పనిచేసి వైఎస్సార్‌సీపీని గెలిపించండి



మైనారిటీ యువతను పరిచయం చేసుకుంటున్న మేరిగ మురళీధర్

గూడూరు రూరల్ : ప్రతి కార్యకర్తా సైనికుల్లా పనిచేసి వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని ఆ పార్టీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ పిలుపునిచ్చారు. ఆయన గురువారం సనత్‌నగర్‌లో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మైనారిటీ నాయకులు, యువతతో పరిచయం చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీలకు సముచిత స్థానం కల్పించారని పేర్కొన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించారని గుర్తు చేశారు. ఎంతో మంచి చేస్తున్న జగనన్నను రెండో సారి సీఎంను చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ నడముబిగించాలని కోరారు. త్వరలో మైనార్టీలతో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మైనారిటీ అధికార ప్రతినిధి, మగ్దూం, అన్వర్‌బాషా, అజీజ్‌ఖాన్, అల్తాఫ్, హషీం, తాళ్లూరు శ్రీనివాసులు, రాఘవరెడ్డి, పెంచలయ్య, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం జగన్



ఓట్లు అభ్యర్థిస్తున్న డాక్టర్ రేవంత్ చక్రవర్తి

గూడూరు రూరల్ : సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని, ఆయన అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు యధావిధిగా అందాలంటే మరోసారి సీఎంను చేసుకోవాలని వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు డాక్టర్ రేవంత్ చక్రవర్తి కోరారు. ఆయన గురువారం గూడూరు పట్టణంలోని 5వ వార్డులో సమాజుకట్ట, తమ్మిశెట్టి గుంట, సత్రపు వీధిలో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. విద్య, వైద్యానికి పెద్ద పీట వేసి పేదలకు కార్పొరేట్ తరహాలో వైద్యం, విద్య అందిస్తున్నట్టు వివరించారు. ఈ క్రమంలో పేదలకు అండగా నిలిచిన సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. చేసిన మంచిని గుర్తుంచుకుని ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. ఎంపీపీ బూదూరు గురవయ్య, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూం, మాజీ కౌన్సిలర్లు తాళ్లూరు శ్రీనివాసులు, గిరిబాబు, అన్నం మురళి, అజీజ్‌ఖాన్, అల్తాఫ్, సుభాన్, రాఘవరెడ్డి, దయాకర్, ఎస్‌కే బాబు, వినోద్, అన్వర్‌బాషా, వార్డు ఇన్‌చార్జులు జలీల్, హషీం తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి



వెంకటగిరి: ర్యాలీ చేస్తున్న జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర



వాకాడు : స్థానిక అశోక్ స్తంభం సర్కిల్‌లో ఏర్పాటుచేసిన మానవ హారం

వెంకటగిరి రూరల్ : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ధ్యానచంద్ర తెలిపారు. ఆయన గురువారం అధికారులు, విద్యార్థులతో కలిసి ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం నుంచి పాత బస్టాండ్, పోలేరమ్మ ఆర్చి, రాజావీధి మీదుగా కై వల్యానది వరకు సాగింది. అక్కడ మానవ హారం ఏర్పాటుచేసి ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమన్నారు. తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునే స్వేచ్ఛ ఓటు ద్వారానే లభిస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సాంబశివరావు, ఎంఈవోలు వెంకటేశ్వర్లు, బాబయ్య, ఏడీఏ నాగార్జునసాగర్, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మన ఓటు.. మన భవిష్యత్

వాకాడు : ఓటు హక్కు మన భవిష్యత్తును మారుస్తుందని తహసీల్దార్ నరసింహారావు తెలిపారు. ఆయన గురువారం వాకాడులో అధికారులు, విద్యార్థులతో కలిసి మన ఓటు– మన భవిష్యత్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎంతో విలువైన ఓటును అమ్ముకోవద్దని, ప్రజాస్వామ్యానికి ఓటు పునాది అని వివరించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ కాంచన, ఎంపీడీవో తోట గోపీనాథ్, ఆర్‌ఐ సెల్వరాజ్, స్వీప్ టీమ్ సభ్యులు రవిచంద్ర, శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన అవసరం

సూళ్లూరుపేట : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూళ్లూరుపేట ఆర్డీవో ఆర్.చంద్రముని కోరారు. పట్టణంలో గురువారం అధికారులు, విద్యార్థులతో కలిసి ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ రెవెన్యూ డివిజనల్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ చేశారు. అక్కడ మానవహారం ఏర్పాటుచేసి ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకుంటామని.. ప్రలోభాలకు లొంగమని ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ గోపాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ చెల్లు గంగాప్రసాద్, ఎస్‌ఐ కే రహీంరెడ్డి, ఎంఈవో శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయండి

చిల్లకూరు : ఎన్నికల్లో ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు సూచించారు. ఆయన గురువారం తమ్మినపట్నం, గుమ్మళ్లదిబ్బ, కొత్తూరు గ్రామాల్లో ఓటర్లకు అవగాహన కల్పించారు. నాయకులు ఓట్లు వేయించుకునేందుకు ప్రలోభ పెట్టడంతో పాటు బెదిరింపులకు పాల్పడితే తమ దృష్టికి తీసుకువస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట వీఆర్వో బాలాజీ ఉన్నారు.

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు

చిట్టమూరు(చిల్లకూరు) : ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసశర్మ తెలిపారు. ఆయన గురువారం ఎంపీడీవో నాగరాజుతో కలిసి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల నిర్వహణపై అధికారులు, బీఎల్‌వోలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా క్షేత్ర స్థాయిలో జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.



ఓటు హక్కు వినియోగంపై ర్యాలీ చేస్తున్న అధికారులు, విద్యార్థులు

పేదల ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించండి



డక్కిలి: వీకేపై సముద్రంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

డక్కిలి : రాష్ట్రంలోని పేదలు ఆత్మాభిమానంతో గౌరవంగా జీవించేలా సంక్షేమ పథకాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పెట్లూరు జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి కోరారు. వారు గురువారం వీకేపై సముద్రం (కొత్తపల్లి)లో ఎన్నికల ప్రచారం చేశారు. గడప గడపకూ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని, వారు పొందిన లబ్ధిని వివరించారు. మూడు పార్టీల కూటమిని నమ్మితే మోసపోవడం ఖాయమన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ డీపీ యాదవ్, నాయకులు ఎం.నారాయణరెడ్డి, వేణునాయుడు, కె.వేణుగోపాల్, నాగభూషణంరెడ్డి, మామిడి శ్రీనివాసులు, డి.పెంచలరెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆలయ మహా కుంభాభిషేకం



ఆలయం వద్ద గోపూజ చేస్తున్న భక్తులు

నాయుడుపేట టౌన్: నాయుడుపేట మండలం చిగురుపాడు గ్రామ సమీపంలోని స్వర్ణముఖి నదీ తీరం వద్ద నిర్మించిన బాల సుబ్రమణ్య స్వామి ఆలయ మహా కుంభాభిక వేడుకలు గురువారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. హైదారాబాద్‌కు డాక్టర్ ఆనంద రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సిద్దార్థ్‌రెడ్డి, నాయుడుపేట, చెన్నై ప్రాంతాలకు చెందిన కమమర్లపూడి సుబ్రమణి సోదరులు సహకారంతో ఆలయాన్ని నిర్మించినట్టు నిర్వాహకులు తెలిపారు. ఆలయం వద్ద రెండు రోజులు పాటు ప్రత్యేక హోమాలు నిర్వహించి గురువారం స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠను వైభవంగా చేపట్టారు. చిగురువాడ పద్మనాభ స్వామి, ఆర్యవైశ్య సంఘం నాయకులు సురేష్, రమేష్, వెంకటేశ్వర్లు, కే సురేంద్రనాథ్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

నేడు వెంకటగిరిలో ఆత్మీయ సమావేశం

వెంకటగిరి(సైదాపురం) : వెంకటగిరిలో బీసీ నాయకుడు బొలిగర్ల మస్తాన్‌యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు నారిబోయిన శ్రీనివాసులు తెలిపారు. అలాగే బీసీ నేతలు, వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డితో పరిచయ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఆత్మహత్యకు యత్నించిన వృద్ధుడి మృతి

చిల్లకూరు : మండలంలోని వల్లిపేడులో ఆత్మహత్యకు యత్నించిన వృద్ధుడు బందిలి సుబ్బరామయ్య(80) మృతిచెందినట్టు ఎస్‌ఐ అంజిరెడ్డి తెలిపారు. ఆయన కొద్దిరోజులుగా ముభావంగా ఉండేవాడని కుటుంబ సభ్యులు తెలిపారని పేర్కొన్నారు. ఏమైందోకాని బుధవారం ఉదయం విషం తిన్నట్టు తెలిపారు. అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని కుటుంబ సభ్యులు నెల్లూరులోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ అతను మృతిచెందినట్టు వివరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.